



సాయంత్రం ఆరు దాటింది.

ఆఫీసునుండి ఇల్లు చేరుకున్నాను

"వచ్చేశారా! .... ఏమయింది? కాయా, పండా?" నా శ్రీమతి కామేశ్వరి తలుపులు తీస్తూనే అడిగింది.

నేను గతుక్కుమన్నాను. ఆఫీసుకు వెళ్ళే ముందు ఆమె నాతో ఏం చెప్పిందో గుర్తు లేదు. డ్రస్ విప్పి, లుంగీ కట్టుకుంటూనే ఆలోచనలో పడ్డాను.

"మాట్లాడరేం? ఏమయింది?" మళ్ళీ అడిగింది.

"అబ్బ! ఏమిటే నీ గొడవ. ఏం చెప్పావు నాతో" అని అడగాలనుకున్నాను. "ఒట్టి మందమతి మనిషి. చెప్పినదేదీ జ్ఞాపకం వుండదు. ఆఫీసులో ఎలా పనిచేస్తున్నారో మరి" అంటూ ముఖం చిట్లించుకుంటుందేమోనని భయపడి "చూడు నువ్వలా కాయలు పళ్ళూ అంటే ఏం తెలుస్తుంది? ముందు కాయంటే ఏమిటో పండంటే ఏమిటో చెప్పు" అన్నాను.

"అదేనండి మీకు పనిమనిషిని కుదర్చమని చెప్పానుగా.... కాయైతే కుదరనట్టు, పండైతే కుదిరినట్టూను...." అంది దీర్ఘం తీస్తూ.

ఈసారి నేను త్రుళ్ళిపడ్డాను. ఆఫీసు వ్యవహారాలలో పడి, అసలు సంగతే మరిచిపోయాను. వెంటనే సమాధానం ఎలా చెప్పాలో తోచక "ఓహ్ అదా.... ఇంకా కుదరలేదు" అన్నాను.

"హమ్మయ్య నేనూ అదే కోరుకుంటున్నాను" నా మాట పూర్తిగా వినకుండానే అంది కామేశ్వరి.

నేను తెల్లబోయాను. "అదేమిటి? పనిమనిషి అవసరం లేదా?" అన్నాను.

"పనిమనిషి కుదిరిందండి" ఆనందంగా చెప్పింది కామేశ్వరి.

"కుదిరిందా...."

"ఔనండి. మన పొరిగింటి రాజేశ్వరమ్మగారు లేరూ—అదే లాయరుగారి భార్య...."

"అయ్యబాబోయ్ ఆవిడ.... మన పనిమనిషా"

"చాల్లెండి వేళాకోలం. చెప్పింది వినకుండా ఎందుకా తొందర.... ఆవిడ ఈ మధ్య మనింటికి వచ్చింది. పనిమనిషిలేక నేను పడుతున్న శ్రమను చూసి, జాలిపడి, ఒక అమ్మాయి తనకు తెలుసునని, తప్పకుండా పంపిస్తానని చెప్పింది. నాలుగు రోజులు అవుతున్నా ఆవిడ పంపలేదు కదాని ఉదయం మీతో మళ్ళీ చెప్పాను. తీరా ఆవిడ ఇప్పుడే పనిమనిషిని పంపింది. నిజంగా ఆ పిల్ల ఎంత పనిగత్తె అనుకొన్నారు? చూడండి మనిల్లు అంతలోనే ఎంత మార్పు చేసిందో" అంది కామేశ్వరి టేబులుమీద కడిగిపేర్చిన సామానుల వేపు చూపిస్తూ.

**చూడు కామూ! నిన్ననే అది పన్లో చేరింది. రాత్రి ఏ తొమ్మిదింటికో ఇంటికి పంపించావు. మళ్ళీ యింత త్వరగా రమ్మంటే ఏంబావుంటుంది మనపైవున్న గౌరవం కొద్ది ఆపిల్ల రెండు రోజులపాటు విసుక్కోకుండా పనిచేసినా, మూడోరోజు మనయింటికోనమస్కారం పెట్టివెళ్ళిపోతుంది**

నేను స్టన్ అయిపోయాను కామేశ్వరి చెప్పేదంతా నిజమన్నట్టు సాక్ష్యం పలుకుతున్నట్టున్నది ఇల్లు నా సంతోషానికి పట్టపగ్గాల్లేకపోయాయి బాత్రూంకేసి చూశాను అప్పటికే పనిపిల్ల ఏవో బట్టలు ఉతుకుతూ కనిపించింది. తృప్తిగా నిట్టూర్చాను

"హమ్మయ్య ఎంత చల్లని వార్త చెప్పావోయ్" అన్నాను మెచ్చుకోలుగా. అంతలోనే నాలో ఒక భయం ఆవహించింది. నిజానికి పనిమనుషులందరూ వచ్చిన రోజు అలాగే పన్లు చేస్తున్నారు కానీ ఎటొచ్చీ వారం పూర్తి కాకుండానే వెళ్ళిపోతున్నారు కారణం నా శ్రీమతి గయ్యాళి గంపకాదు కాకపోయినా కాస్త నోటిదుడుకు మనిషి. పనిమనిషన్న చిన్నచూపుతో కొంచెం అతిగా పెత్తనం చలాయిస్తుంది. ఆమె చేత తిట్లు తినే ఖర్మ లేదంటూ ఎంతో మంది నెలజీతం కూడా అడక్కుండా వెళ్ళిపోయేవారు

నాకా వూరు ట్రాన్స్‌ఫరయి ఆర్నెల్లు దాటింది అంతలోనే కామేశ్వరి మా ఇంట్లో పదిమంది పని మనుషులకు వుద్యోగాలిచ్చి రాజీనామాలు పుచ్చుకుంది అదే నా బాధ.

అప్పటికింకా తెల్లవారలేదు. మా యింటి ముందున్న వేపచెట్టుమీద ఏవో పిట్టలు గోలగా రొద చేస్తున్నాయి. వీధిలో ఎవరో తలుపు తట్టుతుంటే నా నిద్ర చెదిరిపోయింది. ఎవరు? అన్నాను మంచం మీంచే.

"నేనండయ్యగారు" అంది అవతలికంఠం. నేనింకా ఆ గొంతును పోల్చుకోలేను.

కామేశ్వరికి తెలిసింది కాబోలు గబాలున నా పక్కన పడుకున్నదల్లా లేచి, మంగళ సూత్రాలను కళ్ళకద్దుకొని జారిపోయిన పైటను సరిచేసుకుంటూ మంచం దిగింది.

"ఎవరా వచ్చింది?" కామేశ్వరిని అడిగాను.

"అదేనండి.... మన పనిపిల్ల" అంది.


నేను ముఖం చిట్లించాను. నా నిద్ర పాడు చేసినందుకు చిరాగ్గా "ఇదేమిటే ఇంత పెందరాలే తగలడింది" అన్నాను.

"నేనే నిన్న సాయంత్రం ఈ టైంకి రమ్మన్నాను" అంది.

నాగుండె గుభేల్ మంది. "చూడు కామూ—నిన్ననే అది పన్లో చేరింది. రాత్రి ఏ తొమ్మిదింటికో ఇంటికి పంపించావు. మళ్ళీ




యింత త్వరగా రమ్మంటే ఏం బావుంటుంది ? మనపై వున్న గౌరవం కొద్ది ఆ పిల్ల రెండు రోజులపాటు విసుక్కోకుండా పనిచేసినా, మూడోరోజు మన యింటికో నమస్కారం పెట్టి ఖచ్చితంగా వెళ్ళిపోతుంది. నా మాట విను కాము. దాన్నలా పీకాద స్తపు పనులతోరాపి రంపాన పెటకు." అని హెచ్చరిద్దామనుకున్నాను. కానీ నా మాటసలే లెఖ్ఖచెయ్యడు కామేశ్వరి. అంతకే "ఇంత తొందరగా









కారణం ?

ఇంటర్ వ్యూ జరుగుతోంది.

"మనదేశంలో ఎక్కువగా విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్ లు అవడానికి కారణం" అడిగాడు ఆఫీసర్ మధు

"జనాభా తగ్గించడానికి" చెప్పాడు అభ్యర్థి అవతారం.

—జి. ఎమ్. వర్మ (నరసరావుపేట)

ఎందుకు రమ్మన్నావ్. కాస్త పొద్దెక్కాక రమ్మనలేక పోయావా?" అనేశాను

"బావుంది మీ తెలివి బూత్ కెళ్ళి, పాలు యెవరుతెస్తారు. క్షణంలేటయితేచాలు పాలుమరి లేవు పొమ్మంటారు." అంటూ చెంబు తేవ డానికి యింట్లోకి వెళ్ళింది కామేశ్వరి.

నేను మరి మాట్లాడలేకపోయాను.

రెణ్ణెళ్ళు దాటింది. ఆ పనిపిల్ల ధర్మమా అని మాయింట్లో వేళకు అన్ని సదుపాయాలూ కుదురుతున్నాయి. క్షణం తీరికలేకుండా ఇంటి పనులతో సతమతమయే నా శ్రీమతి యిప్పుడు హాయిగా మధ్యాహ్నం పూటలు గంటెడు నవలలు చదువుకుంటూ కూర్చుంటుంది.

ఇంట్లో సకాలానికి నా కాలకృత్యాలు నెర వేరటంతో ఆఫీసులో ఇంతకుముందు నాకున్న లేటు గుమాస్తా పేరు క్రమంగా మాసిపోయింది. బాస్‌తో చీవాట్లు తినటం కూడా తప్పింది. అందుకు నేనెంతో అభినందిస్తున్నాను. పని పిల్లకి మనసులో.

ఆ రోజు నా జీతాలందాయి బాకీలు తీర్చ డానికి డబ్బు లెక్క పెటుకుంటుంటే "బాబు గారు" అన్నమాట వినిపించి తలెత్తిచూశాను. ఎదురుగా పనిపిల్ల.

"ఏమిటి?" అన్నాను.

"మరి.... మరి...." చెప్పడానికి సంశ యిస్తోంది. "ఎందుకా బెదురు?" అంటూనే నావేపు చూసి "చూడండి! వాళ్ళయ్యకు ఒంట్లో బావులేదట అందుకని ఒక నెల జీతం అడ్వాన్సు కావాలట. పోనీ యివ్వరాదు?" అంది కామేశ్వరి.



తోక

"కుక్కకి బిస్కట్ వేస్తే ఎంచక్కా తోకాడిస్తుంది. మనుషులకి ఆ మర్యాద కూడా తెలీదు" అన్నాడు అమర్‌నాథ్, జగన్నాథ్‌తో

"మరి మనుషులకి తోకలేదుగా!" తక్కున చెప్పాడు జగన్నాథ్.

—ఎ ఆర్. ప్రభావతి (విజయవాడ)

నేనొక్కసారి చలించిపోయాను ఆ డబ్బు ఇవ్వటానికి కాదు. నా శ్రీమతిలో వచ్చిన మార్పుకి నిజానికి ఈసారి ఎలాగైనా ఈ పనిపిల్లను నిలుపుకోవాలని నేనోచిట్కా వుపయోగించాను తద్వారా ఇప్పుడు పనిపిల్లమీద నా శ్రీమతి చూపుతున్న ప్రేమాభిమానానికి ఆ చిట్కా చాలావరకూ వుపయోగపడిందని తెలిసి గర్వంగా నవ్వుకున్నాను "సరే దానికేం అలాగే ఇస్తాలే" అన్నాను.

పని పిల్ల నావేపు కృతజ్ఞతగా చూసి తల దించుకుంది.

* * *

"ఏమండోయ్ ఈ నెలలో వస్తున్న ఉగాదికి నాకు పట్టుచీరె కొంటానన్నారు గుర్తుందా!" నేను కూర్చున్న మంచం మీదే మరోపక్క కూర్చుని నాకు తాంబూలం అమరుస్తున్న కామేశ్వరి సన్నగా అంది.

ఆమె ఆ ప్రశ్న ఎప్పుడు వేస్తుందా అని నేనిదివరకు ఎన్నోసార్లు నిరీక్షించాను దానికి జవాబు యేం చెప్పాలో ఇదివరకే నిర్ణయించుకున్నాను కాబట్టి—"గుర్తుంది కామూ.... కానీ ఈ నెలలో డబ్బుచాలదు వచ్చేనెల కొంటాలె" అన్నాను ధైర్యంగా.

"బావుంది మీ తెలివి ఈనెలలో పండగైతే వచ్చేనెలలో చీర కొంటారా... ఇరుగు పొరుగు నన్ను చూసి నవ్విపోరూ...." అంది చిరాగ్గా.

"నువ్వు వాళ్ళకోసం కట్టుకోవుగా చీర! అంత బాధగా వుంటే ఆ నవ్వే వాళ్ళనే కొంత డబ్బు అప్పడగరాదు!" అన్నాను.

"మీకు వుద్యోగం వున్నంతవరకూ నాకా ఖర్మ పట్టదులెండి! ....ఇంతకూ ఏ మాత్రం చాలదంటారు" అంది.

"ఎట్‌లీస్ట్ వంద రూపాయలన్నా కావాలి ఏం!" అన్నాను

"సరే నేనా డబ్బిస్తాను వెళ్ళి తీసుకురండి!" అంది కామేశ్వరి

"ఏమిటి? నువ్వా? నీదగ్గర డబ్బుందా?" అన్నాను ఆశ్చర్యంగా.

"ఏం వుండకూడదా" అదోలా ముఖంపెట్టి అంది కామేశ్వరి.

"అల్సే వుండకూడదనేంకాదు. కాకపోతే ఎక్కడిదా అని"

"మొన్న మా అన్నయ్య మన యింటికి వస్తే అడిగి తీసుకున్నాను" అంది నా షర్ట్ గుండీలు సుతారంగా తిప్పుతూ.

నిజానికి కామేశ్వరి అలా నన్ను మభ్య పెట్టిందని తెలుసుకోకపోలేదు ఆమె దగ్గరున్న ఆ డబ్బు ఎవరిచ్చిందో నాకు బాగా తెలుసు "యింకేం రేపే కొనేద్దాం" అన్నాను ఆమె బుగమీద సన్నగా చిటికెవేసి.

యెంతో సంబరపడిపోయింది కామేశ్వరి.

నాకు మళ్ళీ మరోవూరు ట్రాన్స్‌ఫరయింది.

మేముంటున్న ఇల్లు ఆరోజే ఖాళీ చేసి సామాను అన్నీసర్దుకుని ట్రైన్‌లోకూర్చున్నాం.

నా దగ్గరో పది రూపాయలు అడిగి తీసుకుని, మమ్మల్ని దిగబెట్టటానికి స్టేషన్‌కి వచ్చిన మా పనిపిల్ల చేతిలోపెట్టి, కన్నీళ్ళుపెట్టుకుంది కామేశ్వరి.

నేనూ ఒన్నగా బాధపడ్డాను. కారణందాన్ని చూసికాదు పనిమనిషి బాధ మళ్ళీ నాకు తప్పదనుకదాని.

ట్రైన్ కదిలింది.

అరగంట గడిచాక యెందుకో పనిపిల్ల పస్తావన వచ్చి సన్నగా బాధపడుతోంది కామేశ్వరి.

నేనిక ఆగలేకపోయాను. "పిచ్చిమొహమా నిజానికి నువ్వనుకున్నంత మంచిదేంకాదాపిల్ల" అన్నాను.

చివ్వున తలెత్తి నావేపు చూసింది కామేశ్వరి

"ఔను కామూ....నీ దగ్గర యెందరో పని మనుషులు నువు పురమాయించే పనులు చెయ్యలేక వెళ్ళిపోయేవారుగా.... అందుకని.... ఈ పిల్లను ఈసారి యెలాగైనా నిలబెట్టుకోవాలన్న వుద్దేశంతో దానిచేతికో వందరూపాయలిచ్చి, నీ దగర దాచమన్నాను. అప్పుడు నీకు దానిపై ఒక మంచి అభిప్రాయం ఏర్పడుతుంది. అంతే కాదు ఆ డబ్బు నీ దగ్గర యేదోవిధంగా ఖర్చైపోతే అది యే క్షణంలో అడుగుతుందోనన్న భయంతో, నువు దానితో సరిగా పనిచేయించుకుందువు మీరిద్దరూ ఒకరికొకరు సఖ్యంగా వుండాలనే ఈ నాటకం మాడించాను. మొత్తానికి నా ప్లాన్ సక్సెస్ అయింది" అన్నాను గర్వంగా అసలు రహస్యం వెళ్ళడిస్తూ.


అంతా విని— "ఏమిటి? మీరు పని మనిషికి డబ్బిచ్చారా?" అంది కామేశ్వరి.

"ఔను! ఆ డబ్బేగా నువు మొన్న చీరకు సర్ది యిచ్చింది" అన్నాను.

"కొంపమునిగింది. అది నాకు డబ్బు ఇవ్వలేదండీ! దేవుని సాక్షిగా అది మా అన్నయ్య యిచ్చిందే అయ్యబాబోయ్ అందుకేనన్న మాట నేనెన్నిసార్లు దాని పనులు నచ్చక కోపంతో విరుచుకుపడుతున్నా సహించుకునేది" అంది కామేశ్వరి

నా కళ్ళు తిరిగాయి, నోటమాట రాలేదు. నేనేపరిస్థితిలో వున్నా పట్టించుకోనట్టు రైలు మరింత బిగరగా కూతవేసి పరుగు ప్రారంభించింది.

*



అన్ని రకముల వంట వసులకు
JOHNSON
కుకింగ్ రేంజి
స్నో వి జ న్,
ఏలూరురోడ్డు, విజయవాడ–2.